


**డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సాహిత్యం లభించు ఇతర కేంద్రాలు**

- శ్రీమతి జి. జయప్రద,
  ఫ్లాట్ నెం. 20, ఫిఫ్త్ ఫ్లోర్, సోమవరపు టవర్స్,
  రాజభవన్ రోడ్, సోమాజీగూడ, హైదరాబాద్ - 82
  ఫోన్ నెం. 23325768
- శ్రీ ఐ. అవతారంరాజు,
  12 ఎ, లవకుశ అపార్ట్‌మెంట్, న్యూ వెంకోజీ పాలెం,
  విశాఖపట్నం - 17. ఫోన్ నెం. 2792852
- శ్రీరాఘవేంద్ర బుక్ సెంటర్,
  4/2, అరండల్ పేట, గుంటూరు - 2
  పోన్ నెం. 2233027
- శ్రీ వి. సుబ్బారావు,
  గాయత్రీ సదన్, వార్డ్ నెం. 3, ప్రకాశ్ నగర్, చీరాల.
  ఫోన్ నెం. 235308
- శ్రీ ఎమ్. వెంకటేశ్వర్లు,
  8-60, లాయర్‌పేట ఎక్స్‌టెన్షన్, ఉమా మహేశ్వర
  నగర్, ఒంగోలు - 2. ఫోన్ నెం. 281441

# హిమాలయ శక్తిధారలు



డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

ఎడిటర్: పి. సీతారాముడు

ప్రథమ ముద్రణ : 21.1.04.
ద్వితీయ ముద్రణ : 16.2.04.

వెల: రూ. 3.00 (పోస్టేజి అదనం)

ప్రతులకు:
పి. సీతారాముడు, H/o. శ్రీ కె. భాస్కరరావు, 7-3-14,
నర్సయ్య అగ్రహారం, భీమవరం - 534 203.
ఫోన్ నెం. 08816 - 231755, 9440753115.

ఎమ్. విజయా విశ్వనాధ్, ప్లాట్ నెం. 1, ఆంధ్రా బ్యాంక్
కాలనీ, మలక్‌పేట, హైదరాబాద్ - 500 036.
ఫోన్ నెం. 040 - 55821954

పబ్లిషర్స్:
విశ్వకర్మ పబ్లికేషన్స్, భీమవరం.

ప్రింటర్స్ :
సాయి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, భీమవరం.



# హిమాలయ శక్తిధారలు

2003 ఆగస్టు 29న
గాయత్రీ అనుగ్రహం పీఠం, ఒంగోలులో
మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసం నుండి

శ్రీ గుళ్లపల్లి జయరూప్, Lexington, Kentacky,
U.S.A. వారి సౌజన్యంతో

ఓం ............ ఓం ............ ఓం ............

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవేనమః

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

ఇప్పుడు నేను చెప్పబోతోన్న కొన్ని విషయాలను కొంచెం జాగ్రత్తగా అర్థం చేసుకోండి. వీటి యొక్క పూర్తి వివరాలను 3 సంవత్సరాల తరవాత చెప్తాను.

గత సంవత్సరం శిరిడీకి వెళ్ళొచ్చిన తరవాత కొన్ని విశేషమైన కారణాల వల్ల జాబ్‌కి రిజైన్ చేశాను. తరవాత 2 నెలల క్రిందట దక్షిణేశ్వర్‌కి, హిమాలయాలకి వెళ్ళాల్సి వచ్చింది. దక్షిణేశ్వర్‌కి వెళ్ళాలని 3 ఏళ్ళ నుంచి అనుకొంటున్నప్పటికి ఇప్పటికి అది నెరవేరింది.

చిన్నప్పటి నుంచి ఒక విశేషమైన చేతనత్వం యొక్క మార్గదర్శనంలో నా జీవితం నడుస్తోంది అని భావించేవాడిని. మొన్న దక్షిణేశ్వర్‌కి వెళ్ళినప్పుడు నన్ను ఆ విశేష చేతనత్వం ఏ విధంగా నడిపిస్తోంది అన్నది నాకు పరిపూర్ణమైన అవగాహన వచ్చింది. మూడేళ్ళ



తరవాత ఆ విశేష చేతనత్వంతో నాకు పూర్తి సంబంధం ఏర్పడుతుంది.

- ఆ విశేషమైన శక్తి నా జీవితాన్ని నడిపించటమే కాదు, మొత్తం మానవజాతికే కొన్ని విషయాలను, కొన్ని సంస్కారాలను ప్రత్యక్షంగా నేర్పించటానికి ప్రయత్నం చేస్తోంది.

  కానీ ఆ శక్తికి తగిన మానవశరీరం భూమి మీద లేదు. అంచేత 1934 నుంచి వస్తోన్న ఆ విశేష శక్తిధారకి భూమి మీద ఉన్న మానవశరీరాలు స్పందించలేకపోతున్నాయి.

ఈ డయాబెటిస్, హార్ట్ ట్రబుల్, కేన్సర్, ఎయిడ్స్ లాగే ఇంకొక క్రొత్త రోగం వచ్చేసింది. కానీ ఇంకా డాక్టర్లు దాన్ని రోగం అనుకోవటం లేదు. ఆ రోగం పేరు ఏమిటి అంటే, "ఎయిక్స్" (A.I.C.S. - యాంటీ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ సింద్రోమ్).

మన బ్రెయిన్‌లో ముక్కుకి సంబంధించినది, చెవులకి సంబంధించినది, నోటికి సంబంధించినది, హార్ట్‌కి సంబంధించినది, ఇలాగ రకరకాలైనటువంటి సర్క్యూట్స్ ఉన్నాయి. ఒకొక్క దానికి ఒకొక్క నెర్వస్

స్ట్రెంత్ ఉంటుంది. వాటి నెర్వ్‌స్ స్ట్రెంత్ మారిపోతే ఆ అవయవం యొక్క ఎఫెక్ట్ మారిపోతుంది. ముక్కులోకి వెళ్ళే నెర్వ్‌స్ స్ట్రెంత్ మారిపోయిందనుకోండి, ముక్కు కన్నులాగ పనిచేస్తుంది. ప్రపంచంలో అలా జరిగిన కొన్ని వందల సంఘటనలు రికార్డెడ్‌గా ఉన్నాయి.

వివిధ అవయవాలకు సంబంధించిన ఆ సర్క్యూట్స్ అన్నీ బ్రెయిన్ ద్వారా కంట్రోల్ అవుతున్నాయి. ఈనాడు చాలా మంది మనుష్యులలో ఆ కంట్రోల్ తప్పుతోంది. అంటే ఇంక ఆ పార్ట్ బ్రెయిన్‌కి సవ్యంగా స్పందించదు. దాన్నే గురువులు "ఎయిక్స్" అన్నారు. అదే విధంగా మానవ శరీరాలు కూడా ఆ విశేషమైన శక్తిధారకి స్పందించలేకపోతున్నాయి.

- హిమాలయాలలో "నందనవనం" అనే ఒక ప్లేస్ ఉంది.
- "ద వేలీ ఆఫ్ ఫ్లవర్స్" అని ఇంకొక ప్లేస్ ఉంది.

రెండూ ప్రక్క ప్రక్క స్థలాలే. కానీ ఆ శక్తిధారలకి సంబంధించిన రెండు విభిన్నమైనటువంటి స్థలాలు.

అక్కడ నుంచి కేవలం రెండు సార్లు మాత్రమే శక్తిధారలు భూమి మీద పడ్డాయి.



- రామాయణ కాలంలో రావణ సంహారం జరుగుతోన్నప్పుడు ఒకసారి పడింది.
- శ్రీకృష్ణుడి కాలంలో రాజసూయ యజ్ఞం జరుగుతోన్నప్పుడు ఒకసారి పడింది. దీనిని తట్టుకోలేకే మహాభారత యుద్ధం జరిగింది. దుర్యోధనుడు ఆ శక్తిధారలకు తట్టుకోలేకపోయాడు.
- ఇప్పుడు మళ్ళీ 1934 నుంచి ఆ విశేషమైనటువంటి శక్తిధార కంట్రోల్డ్‌గా రిలీజ్ చేయబడుతోంది.

స్పందించగలిగేవాళ్ళు దానికి డైరెక్ట్‌గా స్పందిస్తే వాళ్ళ ఫ్యూజులు ఎగిరిపోతాయి కనుక ఈ గురుపరంపర ఉన్నదే, శిరిడీసాయి కావచ్చు, రామకృష్ణ పరమహంస కావచ్చు, అరవిందో కావచ్చు, బ్లావెట్స్కీ కావచ్చు, లేకపోతే చీరాలలో ఈ మధ్య తిరుగుతోన్నటువంటి అవధూతలు కావచ్చు,

- వీళ్ళందరూ స్టెప్‌డౌన్ ట్రాన్స్‌ఫార్మర్స్‌లాగా మానవ జాతికి రిలీజ్ అవుతోన్నటువంటి ఆ విశేషమైనటువంటి శక్తిధారలను కంట్రోల్ చేస్తున్నారు.

ఇంతకీ హిమాలయ యాత్రలో నేను అర్థం చేసుకున్నది ఏమిటంటే, ఆ శక్తిధారకి కరెక్ట్‌గా ఎలా

స్పందించవచ్చు అనేదానికి ఒక విశేషమైనటువంటి ప్రయోగాన్ని వాళ్ళు మానవజాతికి అందించారు. ఆ ప్రయోగాన్ని నేను ఆచరించబోతున్నాను.

ఆ ప్రయోగం కొత్తదేం కాదు. ఇప్పుడే నేను చెప్పానుకదా, అవధూతలు కూడా దానికి లింకప్ అయి ఉన్నారని. కానీ వాళ్ళకు తెలియకుండా లింకప్ అయివున్నారు. వాళ్ళు ఎందుకు అలా ప్రవర్తిస్తున్నారో, ఎందుకు అలా చేస్తున్నారో వాళ్ళకి తెలియదు. ఇక్కడ మనం ఆ విశేషమైనటువంటి శక్తిధారకి సవ్యంగా స్పందించగలగాలి.

ఆ స్పందనలో aberration (అస్పష్టత - అపసవ్యత) వచ్చినప్పుడు కొందరిలో దివ్యశక్తులు ప్రకటీకృతమవవచ్చు, కొందరిలో ఉన్న వైబ్రేషన్స్ డల్ అయిపోవచ్చు. ఆ రెండూ జరగవచ్చు.

- ఆ శక్తిధారలను మనం సవ్యంగా ప్రపంచానికి అందజేయగలిగితే అంతకంటే మహోపకారం ఉండదు.

క్రొత్త ఎనర్జీ అయిన ఎలక్ట్రిసిటీని ప్రపంచానికి అందించిన తరవాత ప్రపంచం ఎంత లాభపడిందో



మనం చూస్తున్నాంకదా! అలాగే ఆ దివ్యమైనటువంటి శక్తిని ప్రపంచానికి మనం సవ్యంగా అందజేయగలిగితే అది చాలా గొప్ప సేవ అవుతుంది.

- హిమాలయాల నుంచి ప్రవహిస్తున్న ఆ శక్తికి థియాసఫిస్టులు "శంబాలా" అని పేరు పెట్టారు.

  సాయి దానికి అసలు పేరే పెట్టలేదు, "అల్లా మాలిక్" అన్నాడు.

  వెంకయ్యస్వామి సింపుల్‌గా "పై వాడు ఒప్పుకోడయ్యా" అన్నాడు.

  జీసస్ క్రైస్ట్ "లార్డ్ థై విల్‌బీ డన్" అన్నాడు.

  వాళ్ళు ఏ పేరూ ఇవ్వలేదు దానికి.

- మనం కూడా దానికి ఒక విశేషమైనటువంటి పేరు ఇవ్వటం లేదుకాని, ఆ శక్తికి మనం పెట్టే పేరు ఏమిటంటే, "విల్ పవర్ - సంకల్పము"

ఈ విశేష చేతనత్వము మానవశరీరం మీద ఎలా పనిచేస్తుంది, ఆ పని చేయటానికి కావలసిన ప్రివెంటివ్ మెజర్స్ ఎలా తీసుకోవచ్చు అనేదాన్ని మొన్న నేను హిమాలయాలకు వెళ్ళినప్పుడు వాళ్ళు నాకు ఒక సినిమా రీల్‌లాగ చూపించారు.

✸ ఆ సినిమారీల్‌లో మనలో ఉన్నటువంటి చాలా మంది చాలా వరకూ సహాయపడి దారితప్పిన వాళ్ళూ ఉన్నారు. చాలా మంది క్రొత్త మొహాలు ఉన్నాయి. రాబోయేటటువంటి రోజులలో వాళ్ళు నన్ను కలిస్తే నేను వాళ్ళను గుర్తుపట్టగలుగుతాను.

**ఇదంతా ఎందుకు చెప్తున్నాను అంటే,**

ఒక దివ్యమైన ప్రణాళిక యాక్టివ్‌గా, ఓపెన్‌గా జరుగుతోంది. దానిలో సీక్రెసీ ఏం లేదు. ఇంత వరకూ తెరచాటునవున్న గురువులు ఇప్పుడు మేము బయటకు వచ్చేస్తున్నాం అంటున్నారు.

కానీ వాళ్ళ శక్తిని మీరు తట్టుకోవాలి అంటే, మీకు నేను చెప్తున్నటువంటి బ్యాక్‌గ్రౌండ్ ఉండాలి.

హిమాలయాలలో నందనవనంలో మేడమ్ బ్లావెట్స్కీ "నేను నారదుడిని చూడాలి" అని మాస్టర్ మౌర్యాని కోరింది. "నువ్వు చూడలేవమ్మా!" అన్నాడు. "లేదు, లేదు, నేను చూస్తాను" అని వెంట పడింది.

❀ గురువుల విషయంలో మీరు ఒకటి గుర్తుంచుకోండి, మీకు పాత్రత ఉండి, మీరు చేయగలరు అనిపిస్తే, గురువులు మీ వెంట పడతారు.



మీరు చూడాలనుకుంటే మాత్రం కచ్చితంగా వాళ్ళు మీకు కనిపించరు. మీకు కనిపించారు అంటే, అది మీ ఎబరేషన్ మాత్రమే. గురువు కనిపించాక నీకు ఆయన ఏ పనీ చెప్పలేదు అంటే, ఆ గురువు ఏ ఫూల్ ఆన్ ఎర్త్ అంటాను నేను.

నేను మళ్ళీ మళ్ళీ చెప్తున్నాను, మీరు చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి, దయచేసి గురువుల జోలికి వెళ్ళకండి. మీరు అనవసరంగా మానసిక శాంతిని కోల్పోతారు, చాలా కష్టాలు వస్తాయి మీకు. కానీ మీరు వచ్చేశారు కాబట్టి నేను చేయగలిగింది ఏమీ లేదు, భరించటమే మిమ్మల్ని నేను, నన్ను మీరు.

సరే మాస్టర్ మౌర్య "చూపిస్తాను నీకు, కానీ నువ్వు మూడు రోజులు ఉపవాసం ఉండాలి" అన్నాడు.

♣ ఈ మూడు రోజులు అనేది ఆధ్యాత్మిక జగత్తులో ఎప్పుడూ గుర్తుంచుకోండి. నాలుగవ రోజు పడింది అంటే మీరు ఆధ్యాత్మిక లైనులో లేరని అర్థం. ఏ పని అయినా మూడు రోజులలో అయిపోవాలి.

ఏ దేవతా సాక్షాత్కారం అయినా రామకృష్ణ పరమహంసకి మూడు రోజులలో అయిపోయింది.

కఠోపనిషత్తులో నచికేతుడు యమద్వారంలో మూడు రోజులు నిరీక్షిస్తాడు, మొత్తం జ్ఞానం వచ్చేస్తుంది.

అంచేత గురువు దగ్గరకి వెళ్ళిన తరవాత మూడు రోజులలో మీకు ఏం కావాలో, ఏం చేయాలో అర్థం కాలేదు అంటే, రెండే రెండు పాయింట్స్ ఉండా లక్కడ. మీకు గురుదర్శనం అయినా అవలేదు, లేదా మీరు గురువు అని ఎవరిని అనుకుంటున్నారో వాడు గురువు కాదన్నమాట, నకిలీ గురువు అయివుంటాడు.

సరే మేడమ్ బ్లావెట్స్కీ మూడు రోజులు ఉపవాసం చేసింది. "అదిగో చూడు నారదుడు" అని చూపించాడు మాస్టర్ మౌర్య. అంగుష్ఠమాత్రంగా 2 కిలోమీటర్ల దూరంలో బంగారపు రంగుతో మెరిసి పోతూ కనిపించాడాయన. నారదుడిని, నిజ గురువు దర్శనాన్ని అంత దూరం నుంచి చూడగలము తప్ప, దగ్గర నుంచి చూడలేం.

అంచేత మనం ఇప్పుడు చేయబోయే దీక్షా కార్యక్రమంలో మూడు రోజులు ఉపవాసం చేయమని అనటం లేదు. ఎంచేతంటే, మూడు రోజులు ఉపవాసం చేయమనే గురువు చాలా పెద్ద గురువు అవుతాడు. అదే చిన్న గురువు అయితే ఒక రోజు చాలు అంటాడు.


❋ ఈ కార్యక్రమానికి నాకు వాళ్ళు కచ్చితంగా మూడేళ్ళే టైమ్ ఇచ్చారు. ఈ గురు పౌర్ణిమకి స్టార్ట్ చేశాను. 2004 గురుపౌర్ణిమ, 2005 గురుపౌర్ణిమ, 2006 గురుపౌర్ణిమ. మూడేళ్ళే టైమ్ ఇచ్చారు.

అంటే ఈ మూడేళ్ళల్లో మారినవాళ్ళు చాలు. అంతకంటే ఎక్కువ మంది గురువులకి అక్కర్లేదు.

**నేను చాలా స్పష్టంగా చెప్తున్నానుకదా,**

ఎవడు చేయడో, ఎవడు మధ్యలో వదిలేస్తాడో, ఎవడు క్రొత్తగా వస్తాడో అన్నీ నేను చాలా క్లియర్‌గా చూశాను. కానీ అందరూ కూడా ముఖ్యమైన వాళ్ళే. మీరు అది కూడా గుర్తుంచుకోండి.

❋ ప్రకృతిలో పనిచేసేవాడు ఎంత ముఖ్యమో, పని చేయని వాడు కూడా అంత ముఖ్యమైనవాడే. ప్రకృతిలో ఎవరికి ఉండే ప్లేస్ వాళ్ళకి ఉంటుంది.

బుద్ధుడికి బుద్ధత్వం వచ్చాక నమస్కారం పెట్టాడు. "ఎవరికి పెట్టావు?" అని అడిగాడు. దేవతలకి పెట్టాను అన్నాడు. "రైట్" అన్నాడు.

మళ్ళీ నమస్కారం పెట్టాడు. "ఈసారి ఎవరికి పెట్టావు?" అని అడిగాడు. నాకంటే ముందు బుద్ధత్వం

పొందినవాళ్ళు ఉన్నారుకదా, వాళ్ళకు పెట్టాను. ఎందుకంటే, ఆ పరంపరని నేను ఫాలో అయ్యాను కనుక నాకు బుద్ధత్వం వచ్చింది అన్నాడు. "ఇది లాజికల్‌గా బాగుంది, అయితే సరే!" అన్నాడు.

మూడవసారి మళ్ళా ఇంకొక నమస్కారం పెట్టాడు. "ఈసారి ఎవరికి పెట్టావు?" అని అడిగాడు. రాబోయే బుద్ధులు ఉన్నారే, వాళ్ళకి పెట్టాను అన్నాడు. "రాబోయే వాళ్ళకి ఎందుకయ్యా?" అన్నాడు. పరంపర కనుక, చైన్ కనుక అన్నాడు. నా తరవాత రాబోయే వాడికి బుద్ధత్వం వచ్చే యోగ్యత లేకపోతే నాకు బుద్ధత్వం రాదు. ఇది కంటిన్యూయస్ చైన్ అన్నాడు.

ఆ కంటిన్యూటీలో మన ఆత్మల యొక్క ప్రోగ్రెస్ కార్డ్ చూస్తే అది చాలా అద్భుతంగా కనిపిస్తుంది. అంత క్లియర్‌గా నేను ఎప్పుడూ చూడలేదు.

✤ ఎవ్విరిథింగ్ ఈజ్ ఆల్‌రైట్. ఆ సీన్ చూస్తే, మర్డరర్ దగ్గర్నుంచి ఎవరూ తప్పు చేస్తున్నారు అనిపించదు.

"మరి అయితే నేను చంపేస్తాను మాస్టారు!"

నీ కర్మ అది అయితే నువ్వు చంపుతావుకానీ, నేను చెప్పానని మాత్రం నువ్వు చంపవు.



*చాలా మందికి ఉన్న అపోహ ఏమిటంటే,*

ఆ గురువు వల్ల నేను గొప్పవాడిని అయ్యాను, దీని వల్ల గొప్పవాడిని అయిపోయాను, దాని వల్ల గొప్పవాడినయిపోయాను అని. కాదు,

ఉద్ధరేదాత్మనాఽఽత్మానం నాత్మానమవసాదయేత్
ఆత్మైవ హ్యాత్మనో బన్ధురాత్మైవ రిపురాత్మనః

(భ.గీ. 6-5)

తన్ను తానే యుద్ధరించుకొనవలెను. అధోగతిని బొందించుకొనగూడదు. ఏలయనగా, (ఇంద్రియ మనంబులను జయించినచో) తనకుతానే బంధువున్ను, (జయింపనిచో) తనకుతానే శత్రువున్ను అగును.

నిన్ను నువ్వు ఉద్ధరించుకోవాలి తప్ప గురువు ఏం చేయగలడు? గురువు బూస్టింగ్ ఇవ్వగలడంతే.

అంచేత ఈ దీక్షా కార్యక్రమం ప్రాముఖ్యతని, మీకు ఉండవలసిన సంసిద్ధతను అర్థం చేసుకోండి.

స్వస్తి.